బీసీల్లోని అన్ని వర్గాలకు సముచిత న్యాయానికి కృషి

బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బుసాని వెంకటేశ్వర్‌రావు

బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌కు వివరిస్తున్న పలు సామాజిక వర్గాల ప్రతినిధులు

కలెక్టరేట్, డిసెంబర్ 7 : స్థానిక సంస్థల ఎన్నికల్లో వెనుకబడిన తరగతుల్లోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం చేసేందుకు తమవంతుగా కృషి చేస్తున్నట్లు బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్ బుసాని వెంకటేశ్వర్‌రావు తెలిపారు. స్థానిక సంస్థల్లో వెనుకబడిన తరగతుల రిజర్వేషన్ గుర్తించే అంశంపై ఉమ్మడి కరీంనగర్ జిల్లా బహిరంగ విచారణ, శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, శనివారం నిర్వహించిన డెడికేటెడ్ కమిషన్ విచారణలో 25 విజ్ఞప్తులు వచ్చినట్లు వెల్లడించారు. సమగ్ర కుటుంబ సర్వే పూర్తయిన నెలరోజుల్లోపు తమ నివేదికను ప్రభుత్వానికి, కోర్టుకు అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు అందిన విజ్ఞప్తులతో పాటు ఆయా కులసంఘాల ప్రతినిధులు అందజేసిన సలహాలు, సూచనలు కూడా పరిగణనలోకి తీసుకుని నిర్దిష్టమైన నివేదిక రూపొందిస్తామని స్పష్టం చేశారు. అంతకుముందు నిర్వహించిన బహిరంగ విచారణలో ఉమ్మడి జిల్లాలోని వివిధ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధులు వచ్చి కమిషన్ చైర్మన్‌కు వినతిపత్రాలు అందజేశారు. కాగా, ఉదయం 10.30 గంటలకు విజ్ఞప్తుల స్వీకరణ ప్రారంభమవుతుందని సంబంధిత అధికారులు ప్రకటించారు. ఆ సమయానికి ఆడిటోరియంలో ఏ ఒక్క అధికారి గానీ, సిబ్బంది గానీ లేకపోవడంతో విజ్ఞప్తులు అందించేందుకు వచ్చిన తమను పటించుకోలేదని కుల సంఘాల ప్రతినిధులు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడిటోరియం నుంచి కలెక్టరేట్ ఏవో చాంబర్‌లోకి విచారణ స్థలం మార్చడంపై సమాచారం ఇవ్వలేదని పలువురు బీసీ సంఘాల ప్రతినిధులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యుడు బి.సైదులు, ఇన్‌చార్జి కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, ఆర్డీవో కె.మహేశ్వర్, వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి కె.అనిల్ ప్రకాశ్ కిరణ్‌తో పాటు ఆశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

వినతి పత్రం అందజేత

చొప్పదండి, డిసెంబర్ 7: ఉమ్మడి కరీంనగర్ జిల్లా గౌడ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో సంఘం నాయకులు కరీంనగర్ కలెక్టరేట్‌లో బీసీ డెడికేటెడ్ కమిషన్ చైర్మన్‌ను కలిశారు. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ శాతం పెంచాలని ఆయనకు వినతి పత్రం అందజేశారు.

షాద్‌నగర్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

హుజూరాబాద్ టౌన్: అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న వెలమ సంఘం సభ్యులు

- వెలమ సంఘం నాయకుల డిమాండ్

తెలంగాణచౌక్, డిసెంబర్ 7: వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని పద్మనాయక వెలమ సంఘం జిల్లా అధ్యక్షుడు జువ్వాడి వేణుగోపాల్‌రావు, ప్రధాన కార్యదర్శి చీటి ప్రకాశ్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని ప్రెస్ భవనంలో జిల్లా కమిటీ సభ్యులతో కలిసి వారు శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అనంతరం ప్రెస్ భవనం నుంచి టూటౌన్ పోలీసు స్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యేపై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో నాయకులు గంద్ర సంపత్‌రావు, బోయినిపల్లి భూపతిరావు, నిమ్మనేని భీంరావు, జువ్వాడి అనిల్‌కుమార్, చిట్నేని మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 7: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్ ఫ్లెక్సీని వెలమ సంఘం సభ్యులు దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే శంకర్‌పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పట్టణ సీఐ తిరుమల్ గౌడ్, హుజూరాబాద్ తహసీల్దార్ కనకయ్యకు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో ఆలిండియా వెలమ సంఘం ఈసీ సభ్యురాలు బొంత గోమతి, హుజూరాబాద్ డివిజన్ వెలమ సంఘం అధ్యక్షుడు జగన్మోహన్ రావు, ఉపాధ్యక్షుడు పుల్లూరి ప్రభాకర్‌రావు, కార్యదర్శి సాగి రామ్ భద్రారావు, కళ్లెపు మోహన్ రావు, వర్ధినేని రవీందర్ రావు, బోయినపల్లి వెంకటేశ్వరరావు, కళ్లెపు రాఘవరావు, గుజ్జ మలహలరావు, జనగామ రాజేశ్వరరావు, పొన్నగంటి శ్రావణ్ రావు, సాగి రామ్ భద్ర రావు, నామ శ్రీనివాసరావు, మాసాడి ముత్యంరావు, మాసాడి బాపూరావు, సాగి వీరభద్రరావు, కళ్లెపు సుధాకర్ రావు, బొంత మాధవ రావు, తక్కల్లపల్లి వెంకట్రావు పాల్గొన్నారు.

జమ్మికుంట, డిసెంబర్ 7: వెలమ సామాజిక వర్గాన్ని కించపరుస్తూ మాట్లాడిన షాద్‌నగర్ ఎమ్మెల్యే శంకర్‌పై చర్యలు తీసుకోవాలని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్, వెలమ సంఘం అధ్యక్షులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు, వెలమ సంఘం నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో వారు మాట్లాడారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే శంకర్‌పై ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ పుల్లూరి ప్రభాకర్‌రావు, కోశాధికారి పోల్సాని సత్యనారాయణరావు, ఉపాధ్యక్షులు లింగారావు, శ్రీధర్‌రావు, హేమచందర్‌రావు, సంపత్‌రావు పాల్గొన్నారు.

తెలంగాణ చౌక్, డిసెంబర్ 7: కుల మతాలకు అతీతంగా ప్రజా సేవ చేస్తానని రాజ్యాంగంపై ప్రమాణం చేసి విస్మరించిన ఎమ్మెల్యే శంకర్‌పై శాసన సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని రైతు ప్రజాసంఘాల జాతీయ అధ్యక్షుడు పోలాడి రామారావు తెలిపారు. నగరంలోని ప్రెస్‌భవనంలో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో నాయకులు రవీందర్‌రావు, రాంరెడ్డి, లక్ష్మణ్‌రావు, శ్రీరాంభట్ల దీపక్ బాబు, చంద్రశేఖర్‌రావు పాల్గొన్నారు.

మెడికవర్ ఫ్యామిలీ కార్డుతో వైద్యం

విద్యానగర్, డిసెంబర్ 7: మెడికవర్ దవాఖాన ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డుతో పేషెంట్లకు ఆర్థికపరమైన ఇబ్బందులు తప్పడంతో పాటు వైద్యం అందుబాటులోకి వస్తుందని కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు. శనివారం మెడికవర్ దవాఖాన ప్రవేశపెట్టిన ఫ్యామిలీ కార్డును ఆమె విడుదల చేశారు. ఒక్కసారి ఫ్యామిలీ కార్డు పొందితే 25 శాతం డాక్టర్ కన్సల్టేషన్‌పై, 15 శాతం రక్త పరీక్షలపై, 10 శాతం డేకేర్, క్యాష్ అడ్మిషన్ సేవలపై డిస్కౌంట్ ఉంటుందని తెలిపారు. 30 శాతం హెల్త్ కేర్ సేవలపై, 20 శాతం మందులపై, 10 శాతం హెల్త్ చెకప్స్‌పై రాయితీ ఇవ్వడంతోపాటు 10 కిలోమీటర్ల లోపు ఉచిత అంబులెన్స్ సదుపాయం ఉంటుందని వెల్లడించారు. దేశంలోని ఏ మెడికవర్ హాస్పిటల్‌కు వెళ్లినా ఈ సౌకర్యాలు పొందే అవకాశం ఉంటుందన్నారు. మెడికవర్ సెంటర్ హెడ్ గుర్రం కిరణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో న్యాయవాది తిరుపతిరెడ్డి, మాదాని చంద్రశేఖర్, ఆసుపత్రి మార్కెటింగ్ హెడ్ కోట కరుణాకర్, మనోజ్ పాల్గొన్నారు.

IN THE COURT OF THE CHAIRMAN MOTOR ACCIDENT CLAIMS TRIBUNAL (PRINCIPAL DISTRICT JUDGE) AT HANUMAKONDA
I.A.No. 1390 of 2024
O.P.No. 368 of 2017
Between:
M.Vijay Kumar ...Petitioner
And
1. P.Venkatrajam
2. S.Kiran
3. Future General India Insurance Co Ltd., rep by its Branch Manager At Country Club Hyderabad ...Respondents
NOTICE
To
R1) P.Venkatrajam, S/o.Sammaiah Aged about: 42 years, Occu Driver of the crime vehicle, R/o. Sthambampally village, Mahamutharam Mandal of Karimnagar District
Please take notice that, the above petitioner has filed the above I.A. No. 1390/2022 for condonation of delay of only 74 days in the above O.P. and the above petition is coming for your appearance on 23-12-2024 at 10.30 AM before the above said court. Therefore you are hereby directed to appear on the above said date at 10.30 AM either in person or through an advocate positively failing which the matter will be decided in your absence.
(order through order of the above court)
Sd/- R. SREEHARI SWAMY
V.LALITHA KUMAR
Advocates,
Warangal, Cell: 9849325268

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★Looking for 1-4 yrs. Sales and Marketing Experience profiles in Paints Industry. Working across AP & TS. VG Paintings Industry. Cantact: 9494998833.
NT-326903_All
కావలెను
★ వాటర్ ప్లాంట్‌లో వాటర్ సప్లయ్ చేయుటకు లైసెన్స్ కలిగిన డ్రైవర్లు మరియు హెల్పర్స్ కావలెను. భోజనం మరియు రూం+వసతి కలదు. మరిన్ని వివరాలకు సంప్ర|| కిరణ్ వాటర్ ప్లాంట్ భగత్‌నగర్, కరీంనగర్. సెల్: 6262229222
NTK-335556
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఘనంగా సుబ్రహ్మణ్య షష్ఠి

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 7 : సుబ్రహ్మణ్య షష్ఠిని పురస్కరించుకుని భగత్‌నగర్‌లోని హరిహర క్షేత్రం అయ్యప్ప స్వామి దేవస్థానంలో సుబ్రహ్మణ్య స్వామికి 108 కలశములతో విశేష ఫల పంచామృత అభిషేకాలు, హోమం నిర్వహించారు. సాయంత్రం శ్రీ వల్లీ దేవసేనా సహిత సుబ్రహ్మణ్య స్వామి కల్యాణ మహోత్సవాన్ని పురాణం మహేశ్వర శర్మ, మంగళంపల్లి రాజేశ్వర శర్మ, డింగరి చాణక్య, శ్రీనివాస శర్మ, మూర్తి వైదిక నిర్వహిణలో రాఘవేంద్ర హస్పిటల్ సౌజన్యంతో ఘనంగా జరిపారు. ఇక్కడ ఆలయ ఈవో కాంతారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

కరీంనగర్ రూరల్, డిసెంబర్ 7: నగునూర్ గ్రామంలోని పరివార సమేత దుర్గా భవానీ ఆలయంలో వల్లీదేవసేనా సహిత సుబ్రహ్మణ్య స్వామి వార్ల కల్యాణ వేడుకలు వేద పండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ వంగళ లక్ష్మణ్, ఆలయ కమిటీ బాధ్యులతోపాటు కార్పొరేటర్ వంగళ శ్రీదేవి పాల్గొన్నారు.

కనుల పండువగా అరట్టు

సైదాపూర్, డిసెంబర్ 7: ఎక్లాస్‌పూర్ గ్రామంలో అయ్యప్పస్వామి అరట్టు ఉత్సవం కనులపండువగా సాగింది. ఈ సందర్భంగా గ్రామంలో దీక్షాపరులు శోభాయాత్ర తీశారు. ఇక్కడ అయ్యప్పస్వాములు ఉన్నారు.

జిల్లాలో ఆటో బంద్ విజయవంతం

తెలంగాణచౌక్/ హుజూరాబాద్ టౌన్/ వీణవంక/ గంగాధర/ కరీంనగర్ రూరల్, డిసెంబర్ 7: ఆటో డ్రైవర్ల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ ఆటో యూనియన్ జేఏసీ చేపట్టిన రాష్ట్ర వ్యాప్తబంద్ జిల్లాలో విజయవంతం అయింది. ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా బంద్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు సమావేశంలో తెలంగాణ ఆటో ట్రాన్స్‌పోర్టు యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాస్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు మద్దెల రాజేందర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఆటో యూనియన్ నాయకులతో చర్చించి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు సంపత్‌పటేల్, గోపాల్‌రెడ్డి, నరసింహ నాయక్ పాల్గొన్నారు. హుజూరాబాద్ పట్టణంలోని ఆటో బంద్‌లో పాల్గొన్న డ్రైవర్లు, ఆటో యూనియన్ల నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఆటో ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ మండలాధ్యక్షుడు ఆరెల్లి రాములు, కార్యవర్గ సభ్యులు చల్లూరి రాజయ్య, శ్రీను, గోపాల్, వీరభద్ర స్వామి, తిరుపతి, భిక్షపతి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు. వీణవంకలో శ్రీ ఆంజనేయ ఆటోయూనియన్ ఆధ్వర్యంలో ఆటో, ఆటోట్రాలీ, క్యాబ్, టాటాఏస్ యజమానులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. కార్యక్రమంలో ఆటోయూనియన్ అధ్యక్షుడు రెడ్డిరాజుల రవీందర్, ఉపాధ్యక్షులు వంగ రమేశ్, గెల్లు మల్లయ్య, కోటేశ్వర్, మోటం శ్రీనివాస్ పాల్గొన్నారు. గంగాధర మండలం మధురానగర్ చౌరస్తాలో ఆటో డ్రైవర్లు బంద్‌లో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, ఆటోల బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు మద్దతు ప్రకటించి బంద్‌లో పాల్గొన్నారు. ఇక్కడ ఆటో యూనియన్ అధ్యక్షుడు గంగాధర శంకర్, సభ్యులు ఉన్నారు. కరీంనగర్ మండలం నగునూర్ గ్రామ వద్ద రాయపట్నం రహదారిపై జాబ్లీనగర్, నగునూర్, చామనపల్లి, ఎలబోతారం గ్రామాల ఆటో బంద్‌లో భాగంగా డ్రైవర్లు ఆందోళన చేశారు. బొమ్మకల్ బైపాస్ వద్ద ఆటో యూనియన్ నాయకులు ఆటోలను అడ్డుకొని బంద్‌కు సహకరించాలని కోరారు. అలాగే బొమ్మకల్‌లోని చల్మెడ దవాఖాన వద్ద రాజీవ్ రహదారిపై ఆటో యూనియన్ నాయకులు ఆందోళన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఆటో యూనియన్, జేఏసీ నాయకులు బొగ్గుల మల్లేశం, కొత్తకొండ సుభాష్, బుచ్చాల కొమురయ్య, లింగపెల్లి రాజు, సతీశ్, వడ్లకొండ నర్సయ్య, ఆవారి రమేశ్, కొడిముంజ తిరుపతి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, డిసెంబర్ 7: నగరంలో విద్యుత్ తీగల కింద ఉన్న చెట్ల కొమ్మలు తొలగిస్తున్నందున ఆదివారం పలు ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు టౌన్-2 ఏడీఈ లావణ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9.30నుంచి 11.30గంటల వరకు శ్రీరాం నగర్, ఆదిత్య నగర్, సాలంపుర, కొత్త యాస్వాడ, విద్యానగర్, శాతవాహన యూనివర్సిటీ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని తెలిపారు.

- నగరంలో మరమ్మతులు చేపడున్నందున ఆదివారం ఉదయం 9నుంచి 11గంటల వరకు డంప్ యార్డు, బీఎస్ఎన్ఎల్ టవర్, కోతిరాంపూర్, ఆటోనగర్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ఇసుక వాహనాల పట్టివేత

వీణవంక, డిసెంబర్ 7: మండలంలోని మానేరు వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న వాహనాలను పోలీసులు పట్టుకున్నారు. చల్లూరు గ్రామానికి చెందిన పల్లపు గంగయ్య, మామిడి మొండయ్యకు చెందిన ట్రాక్టర్‌లలో, పల్లపు స్వరూపకు చెందిన ట్రాలీలో ఇసుకను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకొని, ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి పేర్కొన్నారు.

నేషనల్ కాన్ఫరెన్స్‌కు పారమిత ఉపాధ్యాయుడు ఎంపిక

సాహును అభినందిస్తున్న ప్రసాదరావు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 7 : ఇంటర్ డిసిప్లినరీ ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ అప్రోచ్‌పై తన పరిశోధనా పత్రాన్ని 13వ జాతీయ సదస్సులో సమర్పించడానికి జిల్లా కేంద్రానికి చెందిన పారమిత విద్యాసంస్థల ఉపాధ్యాయుడు, ప్రాజెక్ట్ బేస్డ్ లెర్నింగ్ హెడ్ లలిత్ మోహన్ సాహు ఎన్‌సీఆర్‌టీఈకి ఎంపికయ్యారని పాఠశాల డైరెక్టర్ టీఎస్‌వీ రమణ ఒక ప్రకటనలో తెలిపారు. గణిత విద్యపై ఎన్‌సీఆర్‌టీఈ న్యూఢిల్లీలో వచ్చే నెల 2 నుంచి 4 వరకు జరిగే సదస్సులో ఆయన పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా సాహును పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు ప్రత్యేకంగా అభినందించారు. ఇక్కడ విద్యాసంస్థల డైరెక్టర్లు ఉన్నారు.

ఉత్సాహంగా పేరెంట్స్ ఖేల్

పోటీల్లో పాల్గొన్న విద్యార్థుల తల్లులు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 7: కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పేరెంట్స్ ఖేల్ వేడుకలు అట్టహాసంగా నిర్వహించగా, ఈ వేడుకలను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వీ నరేందర్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు వారి పిల్లల భవిష్యత్తును సమీక్షిస్తూ వారికి కావాల్సిన వనరులను కల్పిస్తూ, వారి అద్భుతమైన జీవనానికి నాంది పలుకాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులకు పలు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సుమారు 200 మంది తల్లిదండ్రులు, వారి పిల్లలతో కలిసి పాల్గొన్నారు.

సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభం

చొప్పదండి/ రామడుగు/ హుజూరాబాద్‌టౌన్/ కొత్తపల్లి, డిసెంబర్7 : చొప్పదండి మున్సిపల్ పరిధిలోని యువతీ యువకులకు శనివారం చొప్పదండి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ సీఎం కప్ ఆటల పోటీలు ప్రారంభించారు. హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఆర్డీవో రమేశ్‌బాబు, రామడుగు మండలం గోపాల్‌రావుపేట అల్ఫోర్స్ హైస్కూల్లో మండల విద్యాధికారి వేణుకుమార్, కొత్తపల్లి మండలంలోని ఎలగందుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డీవైఎస్‌వో వీ శ్రీనివాస్‌గౌడ్ ఆటల పోటీలను ప్రారంభించారు.

కోరాజాన్సన్‌లో రెడ్ డే వేడుకలు

కమాన్‌చౌరస్తా, డిసెంబర్ 7 : నగరంలోని కోరా జాన్సన్ పాఠశాలలో శనివారం వీకెండ్ సంబురాల్లో భాగంగా రెడ్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. కోరా జాన్సన్ పాఠశాల, ప్రీ ప్రైమరీ విద్యార్థులు వేడుకల్లో పాల్గొని సందడి చేశారు. కార్యక్రమంలో చైర్మన్ మహిపాల్ రెడ్డి, వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరికృష్ణ, వంగల సంత్‌రెడ్డి పాల్గొన్నారు.

హామీలు అమలు చేయకపోతే పోరాటమే

గన్నేరువరం, డిసెంబర్ 7: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయకపోతే పోరాటం తప్పదని సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి హెచ్చరించారు. శనివారం మండలకేంద్రంలో పార్టీ మండల ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి చొక్కల శ్రీశైలం, యూత్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి మహేందర్, మండల కార్యదర్శి, నాయకులు కూన కిష్టయ్య, కూన మల్లయ్య, బోయిని మల్లయ్య, లక్ష్మణ్, నాగయ్య, ప్రవీణ్, శ్రీనివాస్, ఎండీ నయీం, రాజమల్లు, తిరుపతి, సంబు తిరుపతి, ఆంజనేయులు పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి..

రూ.వేలు పోగొట్టుకున్న అమాయకులు

జమ్మికుంట, డిసెంబర్ 7: సైబర్ నేరగాళ్ల వలలో పడి ఇద్దరు అమాయకులు రూ.వేలు పోగొట్టుకున్న ఘటన జమ్మికుంటలో చోటు చేసుకోగా.. పట్టణ సీఐ రవి కేసు నమోదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపల్ పరిధిలోని పిట్టల వాడకు చెందిన మాచర్ల వినయ్‌కి ముద్ర లోన్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. మీకు లోన్ మంజూరు చేశాం.. మా ఫోన్‌కు కొంత డబ్బు పంపించాలని అపరిచిత వ్యక్తి నుంచి ఫోన్ చేశాడు. నిజమేనకున్న వినయ్, మొబిక్విక్ యాప్ ద్వారా రూ.6120, గూగుల్ పే నుంచి రూ.14120 పంపించాడు. మరోసారి అపరిచిత వ్యక్తి నుంచి వినయ్‌కి కాల్ వచ్చింది. రూ.12999 కడితేనే లోన్ అందిస్తామని సైబర్ మోసగాడు చెప్పాడు. దీంతో బాధితుడు వినయ్ తాను మోసపోయానని గ్రహించాడు. పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదైందని సీఐ చెప్పారు. అలాగే.. పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ములుకోజు కృష్ణకు మీ క్రెడిట్ కార్డు అప్‌డేట్ చేస్తున్నామంటూ.. ఓ వ్యక్తి నుంచి ఫోన్ వచ్చింది. వాట్సాప్ లింక్ పంపిస్తున్నాం.. ఓపెన్ చేయాలని చెప్పాడు. దీంతో కృష్ణ, సదరు లింక్‌ను ఓపెన్ చేశాడు. ఓటీపీ చెప్పడంతోనే కృష్ణ బ్యాంకు అకౌంట్‌లో ఉన్న రూ. 32,900 డెబిట్ అయ్యాయి. బాధితుడి ఫిర్యాదు మేరకు సైబర్ నేరగాడిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రవి తెలిపారు.

ఇద్దరు మైనింగ్ అధికారుల సస్పెన్షన్?

ముకరంపుర, డిసెంబర్ 7: జిల్లా మైనింగ్ శాఖలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులను ఆ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు తెలుస్తున్నది. గతంలో ఇక్కడ ఏడీగా పనిచేసి ప్రస్తుతం వరంగల్ డీడీగా ఉన్న అధికారితోపాటు ప్రస్తుతం ఏడీగా ఉన్న మరో అధికారిని మైనింగ్ శాఖ ఉన్నతాధికారులు సస్పెండ్ చేసినట్లు సమాచారం. 2013లో గ్రానైట్ క్వారీల్లో లావాదేవీల విషయంలో ఈ ఇద్దరు అధికారులు సస్పెన్షన్‌కు గురైనట్లు తెలుస్తున్నది. శనివారం సాయంత్రం ఉత్తర్వులు వెలువడినట్లు తెలుస్తుండగా అధికారిక ఆదేశాలు అందలేదు.

పాఠశాల భవనాన్ని ఖాళీ చేయాలి: ఎంఈవో

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 7: హైకోర్టు, జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు పట్టణంలోని విశ్వప్రగతి విద్యాలయ భవనాన్ని ఖాళీ చేయాలని హుజూరాబాద్ మండల విద్యాధికారి భూపతి శ్రీనివాస్ పాఠశాల యాజమాన్యాన్ని శనివారం ఒక ప్రకటనలో ఆదేశించారు. గతంలో ఇచ్చిన ఆదేశాల గడువు ముగిసిందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల నడిపితే చట్ట ప్రకారం చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకం లేకుండా యాజమాన్యం తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

బాలికల హాకీ జట్టు కోచ్‌గా హుజూరాబాద్ వాసి

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 7: ఈనెల 9 నుంచి మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని మాండసోర్‌లో జరుగనున్న జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొనే తెలంగాణ అండర్ -14 బాలికల హాకీ జట్టుకు కోచ్‌గా పట్టణానికి చెందిన యేముల రవికుమార్ ఎంపికయ్యారు. ఆయన ప్రస్తుతం శంకరపట్నం మండలం మెట్‌పల్లిలోని ప్రభుత్వ పాఠశాలలో పీఈటీగా సేవలందిస్తున్నారు. రవికుమార్ ఎంపికపై హాకీక్లబ్ శాశ్వత అధ్యక్షుడు తోట రాజేంద్రప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, క్లబ్ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, ఎస్జీఎఫ్ జిల్లా కార్యదర్శి వేణుగోపాల్, హెచ్ఎం విష్ణుకుమార్ హర్షం వ్యక్తం చేశారు.

జాతీయస్థాయి పోటీలకు జిల్లా క్రీడాకారులు

కొత్తపల్లి, డిసెంబర్ 7 : ఈ నెల 8 తేదీ నుంచి ఒడిశా రాష్ట్రంలో జరిగే 39వ జాతీయ స్థాయి జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ పోటీలకు జిల్లాకు చెందిన ముగ్గురు క్రీడాకారులు ఈ విష్ణువర్ధన్, ఎం. వినయ్, గైని నక్షత్ర ఎంపికయ్యారు. ఎంపికైన క్రీడాకారులను, శిక్షణ అందించిన కోచ్‌లైన వరుణ్ కృష్ణన్, తిరుపతిని శనివారం జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నందెల్లి మహిపాల్, కడారి రవి తదితరులు అభినందించారు.

ఆటో ఢీకొని గొర్రెల కాపరి మృతి

తిమ్మాపూర్, డిసెంబర్7: ఆటో ఢీకొని గొర్రెల కాపరి మృతి చెందాడు. నుస్తులాపూర్ గ్రామానికి చెందిన తమనవేని కనకయ్య (63) అనే వ్యక్తి శుక్రవారం సాయంత్రం గ్రామ శివారులో తన గొర్రెల మందను దొడ్డిలో ఉంచి ఇంటికి వెళ్తుండగా నుస్తులాపూర్ స్టేజ్ వద్ద వెనుక నుంచి ఆటో ప్రమాదవశాత్తు అతివేగంగా ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే కుటుంబ సభ్యులు దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ అర్ధరాత్రి సమయంలో మృతి చెందాడు. కనకయ్య కొడుకు సంపత్ ఫిర్యాదు మేరకు ఆటో డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎల్ఎండీ పోలీసులు తెలిపారు.

తెలంగాణ తల్లిని కాంగ్రెస్ ప్రచార ప్రతిమలా మార్చడం సరికాదు

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 7: తెలంగాణ తల్లిని కాంగ్రెస్ ప్రచార ప్రతిమలా మార్చడం సరికాదని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, జిల్లా ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు కొలిపాక సమ్మయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభుత్వం మారినంత మాత్రాన తెలంగాణ తల్లిని మారుస్తారా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ తల్లి రూపాన్ని మార్చడంపై మేధావులు ప్రజా సంఘాలు, రాజకీయ నాయకులు పార్టీలకు అతీతంగా స్పందించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించాలని కోరారు.

క్షయ నివారణపై సంచార వాహనం ప్రారంభం

విద్యానగర్, డిసెంబర్ 7: క్షయ నివారణపై ప్రచార వాహనాన్ని అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ శనివారం కలెక్టరేట్ నుంచి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా టీబీ నిర్మూలన అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ, క్షయ నివారణ చర్యల్లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిక్షయ్ శిబిర్ పేరుతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నదని తెలిపారు. ఇందులో భాగంగా ప్రజల్లో క్షయవ్యాధి రావడానికి ఎక్కువగా అవకాశం ఉన్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రచార వాహనం వచ్చే మార్చి 24 వరకు జిల్లాలో పర్యటిస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో మహేశ్వర్, వైద్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మానకొండూర్, డిసెంబర్ 7: మండల కేంద్రంలోని రాజీవ్‌నగర్ కాలనీలో టీబీ క్యాంపైన్ నిక్షయ్ శిబిర్ కార్యక్రమాన్ని డీటీసీవో రవీందర్‌రెడ్డి ప్రారంభించి, టీబీ వ్యాధిపై ఉన్న అపోహలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మానకొండూర్ పీహెచ్‌సీ వైద్యాధికారులు డాక్టర్ సౌమ్య, డాక్టర్ మహ్మద్ సల్మాన్, సీహెచ్‌వో రాజానాయక్, హెల్త్ సూపర్‌వైజర్స్ జుబేర్, స్నేహలత, సిబ్బంది పాల్గొన్నారు.

జమ్మికుంట మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారంపై స్టే

జమ్మికుంట, డిసెంబర్ 7: జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకార ప్రక్రియను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వులు జారీచేసింది. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా పుల్లూరి స్వప్న, అలియాస్ బొడ్డు స్వప్న ఎన్నిక చెల్లదంటూ పిటీషనర్ కృష్ణ కిష్టయ్య హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు న్యాయవాది పాదం రాజేందర్ వాదనలు వినిపిస్తూ జమ్మికుంట మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పదవి ఎస్సీ మహిళకు రిజర్వు అయిందని, అయితే చైర్‌పర్సన్‌గా నియామకమైన మహిళ స్కూల్ రికార్డులో బీసీ వడ్రంగిగా ఉండగా తప్పుడు ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికెట్ పొందారని తెలిపారు. దీనిపై పలుసార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. స్వప్న కులంపై సమగ్ర విచారణ జరుపాలని హైకోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన మహిళ కులం నిర్ధారణపై విచారణ చేసి రెండు రోజుల్లో కోర్టుకు నివేదిక అందజేయాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి కలెక్టర్‌ను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు పిటిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. అప్పటి వరకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ప్రమాణ స్వీకార ప్రక్రియను నిలిపివేయాలని హైకోర్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు తెలిపారు.

రాష్ట్ర స్థాయి ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా వెంకటేశ్వర్లు

విద్యానగర్, డిసెంబర్ 7 : రాష్ట్ర స్థాయి ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్‌గా గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కరీంనగర్‌లో టీబీ విభాగంలో పని చేస్తున్న సాదుల వెంకటేశ్వర్లు ఎంపికయ్యారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఎల్‌టీగా ఎంపిక కావడంపై వెంకటేశ్వర్లుకు వైద్యాధికారులు, సిబ్బంది ప్రత్యేక అభినందనలు తెలిపారు.

'కాంగ్రెస్ ప్రభుత్వానివి ఆరు అబద్ధాలు.. 66 మోసాలు'

విద్యానగర్, డిసెంబర్ 7: కాంగ్రెస్ పార్టీ ఆరు అబద్ధాలు, 66 మోసాలను ప్రజలకు వివరిస్తామని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తెలిపారు. బీజేపీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ దూబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం శాతవాహన యూనివర్సిటీ నుంచి టవర్‌సర్కిల్ వరకు భారీ వాహన ర్యాలీ చేపట్టి, సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, మోసం చేయడం కాంగ్రెస్ నైజం అని, అందుకే మోసాలను నిలదీయడానికి బీజేపీ పోరాటం చేస్తున్నదన్నారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ఉపాధ్యక్షులు కళ్లెం వాసుదేవ రెడ్డి, కన్న కృష్ణ, ఎర్రబెల్లి సంపత్ రావు, నాయకులు, కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణను జాప్యం చేస్తున్న రేవంత్‌రెడ్డి

గంగాధర, డిసెంబర్ 7: ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తొలి రాష్ట్రంగా తెలంగాణను నిలబెడుతామని అసెంబ్లీలో ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి, ఏడాది గడిచినా హామీని నిలబెట్టుకోలేదని ఎంఎస్‌పీ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ అన్నారు. శనివారం గంగాధరలో నిర్వహించిన ఎంఆర్‌పీఎస్, అనుబంధ సంఘాల సమీక్షా సమావేశంలో వారు మాట్లాడారు. చేవెళ్ల డిక్లరేషన్‌ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్నారు. అనంతరం ఎంఆర్‌పీఎస్ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గంగాధర రవి, అధికార ప్రతినిధిగా దోమకొండ అనిల్, ఉపాధ్యక్షుడిగా బొడ్డు రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా పొత్తూరి వినయ్, కార్యదర్శిగా దోమకొండ నరేశ్, సంయుక్త కార్యదర్శిగా గంగాధర మల్లేశ్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో నాయకులు చిలుముల రాజయ్య, దండు అంజయ్య, తడగొండ శంకర్, గంగాధర రఘు, గుంటుకు జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 2 మైనార్టీ అభ్యర్థులకు మాక్ టెస్టులు

కలెక్టరేట్, డిసెంబర్ 7: గ్రూప్ 2 పరీక్షలకు హాజరయ్యే జిల్లాలోని మైనార్టీ అభ్యర్థులకు మాక్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమాధికారి బి.పవన్‌కుమార్ తెలిపారు. ఈనెల 9, 10 తేదీల్లో ఉదయం 10.30 నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయని వెల్లడించారు. జిల్లాకేంద్రంలోని మైనార్టీ బాలురు 1 గురుకుల పాఠశాలతో పాటు విట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాల కోసం జిల్లాకేంద్రంలోని కలెక్టరేట్ భవనంలో గల మొదటి అంతస్తులోని మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఇంతకుముందు రిజిస్ట్రేషన్ చేసుకోలేని మైనార్టీ అభ్యర్థులను కూడా పరీక్ష రాసేందుకు అనుమతించనున్నట్లు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.

విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి

గంగాధర, డిసెంబర్ 7: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతూ భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగాలని డీఐఈవో జగన్మోహన్‌రెడ్డి సూచించారు. గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం పేరెంట్ టీచర్ సమావేశానికి డీఐఈవో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రానున్న ఇంటర్మీడియెట్ పరీక్షల కోసం అధ్యాపకులు 90 రోజుల ప్రణాళికను తయారు చేసుకుని విద్యార్థులను సిద్ధం చేయాలని సూచించారు. అనంతరం కళాశాల అధ్యాపకులు డీఐఈవోను శాలువాలతో సన్మానించారు. ఇక్కడ ఎంపీడీవో రాము, ప్రిన్సిపాల్ సత్యనారాంజనేయ, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పసిడి పతకం సాధించాలి

కొత్తపల్లి, డిసెంబర్ 7 : జాతీయస్థాయి జూడో చాంపియన్‌షిప్ పోటీల్లో పసిడి పతకంతో జిల్లాకు తిరిగిరావాలని అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ సూచించారు. కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలకు చెందిన రేవతి త్రిపుర రాష్ట్రంలోని అగర్తలలో ఈనెల 12 నుంచి 15 వరకు జరుగనున్న 68వ జాతీయస్థాయి పాఠశాలల అండర్-17 బాల బాలికల జూడో చాంపియన్‌షిప్ పోటీలకు ఎంపికైంది. కాగా, ఆమెకు ఆర్థికంగా సమస్యలు అడ్డురాగా వెంకట్ ఫౌండేషన్ నిర్వాహకుడు గంప వెంకట్ అదనపు కలెక్టర్ చేతుల మీదుగా రేవతికి ఆర్థిక సాయాన్ని అందించారు.

కాంగ్రెస్ ప్రభుత్వ తీరు నియంత పాలనకు నిదర్శనం

హుజూరాబాద్ టౌన్, డిసెంబర్ 7 : కాంగ్రెస్ ప్రభుత్వ తీరు నియంత పాలనకు నిదర్శనమని బీఆర్ఎస్ యూత్ నియోజకవర్గ ఇన్‌చార్జి తొగరు శివకృష్ణ ఆరోపించారు. మాజీ మంత్రి హరీశ్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డిని అరెస్టు చేయడాన్ని శనివారం ఒక ప్రకటనలో ఆయన ఖండించారు. బీఆర్ఎస్ నేతలకు అక్రమ కేసులు, అరెస్టులు కొత్త కాదని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

మెగా పశువైద్య శిబిరానికి విశేష స్పందన

రామడుగు, డిసెంబర్ 7 : రామడుగు మండలం వెలిచాల, దత్తోజిపేట గ్రామాల్లో శనివారం పీవీ నర్సింహారావు పశువైద్య విశ్వవిద్యాలయం, కోరుట్ల పశువైద్య కళాశాల, పశువైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎన్ఎస్ఎస్ మెగా వైశువైద్య శిబిరానికి రైతుల నుంచి విశేష స్పందన లభించింది. ఇందులో భాగంగా సుమారు 485 వివిధ రకాల పశువులకు పలు సమస్యలను పరీక్షించి వైద్యం చేశారు. ఈ కార్యక్రమంలో పశువైద్య కళాశాల ప్రొఫెసర్లు డాక్టర్ వెంకటేశ్వర్లు, నాగరాజు, శకరాం, అంబిక, శ్రీనివాస్, అనిల్, జగన్మోహన్‌రెడ్డి, రవి, విశాల్, సురేశ్, రవికాంత్, ప్రియాంక, సాయిచరణ్, రామడుగు మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.